TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 03 | సంచిక : 08 | మంగళవారం 25 - 03 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6/-

## కాంగ్రెస్ పాలనలో ధ్వంసమవుతున్న పల్లెలు



మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జనం వెలుగు, హైదరాబాద్ మార్చి 24:-** కాంగ్రెస్ పాలనలో పల్లెలన్నీ ధ్వంసమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ధ్వజమెత్తారు. పల్లెలను పట్టించుకునే నాథుడు లేడు అని విమర్శించారు కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు. అడుక్క తిననివ్వదు. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయన్నారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుండి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. నాడు పచ్చబడ్డ పల్లెలు నేడు ఎండుతున్నాయి. తాగునీటికి గోస వచ్చిందన్నారు. వీధి దీపాలు వెలగడం లేదన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. నాడు గ్రామాల కోసం పల్లె ప్రగతి పట్టణాల కోసం పట్టణ ప్రగతి నిర్వహించామని కేటీఆర్ తెలిపారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

## బీఆర్ఎస్ విష ప్రచారాన్ని తిప్పికోట్టాలి

- ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లాలి
- ప్రభుత్వం పరంగా లబ్ధి పొందిన వారి జాబితా ప్రతి గ్రామంలో ప్రదర్శిస్తాం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ ఘనత- మంత్రి శ్రీధర్ బాబు

**జనం వెలుగు, హైదరాబాద్, మార్చి 24:-** బిఆర్ఎస్ చేసే విష ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు. ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరి పేరు గ్రామాల్లో ప్రదర్శించడం జరుగుతుందని అందుకు సంబంధించిన ఆదేశాలు అధికారులకు ఇచ్చామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గల్లా ఎగేరెస్కొని తిరగాలని సూచించారు. దేశంలో ఎవరు చేయలేని కులం గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేయడమేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని పథకాల ద్వారా లబ్ధి పొందుతూ కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేసే వారి పేర్లను బయటపెడతామని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం మనకున్న ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని ఎలాంటి సిద్ధాంతం లేకుండా బిజేపి ముందుకు పోతుందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో జై భీమ్, జై సమ్మిదాన్, జై బాపు అనే కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రతి గడపగడపకు పోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ఠం చేసే బాధ్యత కార్యకర్తలు నాయకులపైనే ఉందని, ఆ విధంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు.



## సస్పెన్షన్ బులెటిన్ ఇవ్వాలని ఎంఎల్ఎ జగదీష్ రెడ్డి డిమాండ్



**జనం వెలుగు, హైదరాబాద్ మార్చి 24:-** సస్పెన్షన్ బులెటిన్ ఇవ్వాలని ఎంఎల్ఎ జగదీష్ రెడ్డి డిమాండ్ చేశాఎరు. ఇప్పటివరకు తనని సస్పెండ్ చేస్తూ బులెటిన్ ఎందుకు ఇవ్వలేదని ఎంఎల్ఎ జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీకి రావొద్దు అనడానికి ఎలాంటి పరిమితి ఉందని, తనని సస్పెండ్ చేసినట్లు బులెటిన్ ఇస్తే తాను రాను అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎ జగదీశ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేశారని, వారం నుంచి ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదన్నారు. అసెంబ్లీ ఇష్టారాజ్యంగా నడుస్తోందని, పద్ధతి ప్రకారం నడవట్లేదని, రాజ్యాంగం విలువలు, నిబంధనలు లేకుండా అసెంబ్లీ నడుస్తోందని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు.సస్పెండ్ చేశారో లేదో ఇప్పటికీ ఆధారాలు లేవని, ఇప్పటికే సభాపతిని రెండుసార్లు కలిసి విజ్ఞప్తి చేశానని, ప్రభుత్వ అరాచకత్వానికి పరాకాష్టలా కనిపిస్తోందని ధ్వజమెత్తారు. సస్పెన్షన్ బులెటిన్ ఇవ్వాలని, లేకుంటే సభాపతిని కలుస్తానని వివరించారు. తాను కోర్టుకు పోతానన్న భయంతో బులెటిన్ ఇవ్వడంలేదని మండిపడ్డారు. మంత్రులు జవాబివ్వలేకపోవడంతోనే ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారని జగదీశ్ రెడ్డి చురకలంటించారు. దావత్‌లకు కూడా మంత్రులు ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని, నిన్న జానారెడ్డి ఇంట్లో జరిగిన దావత్‌కు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హెలికాప్టర్లలో వెళ్లారని తెలిపారు.

## కేసీఆర్ ధీమా....ఏంటీ



**జనం వెలుగు, హైదరాబాద్, మార్చి 24:-** మళ్లీ నేనే సీఎం.. రాస్కో సాంబా.. అంటూ గబ్బర్‌సింగ్ రేంజ్‌లో డైలాగులు కొడుతున్నారు కేసీఆర్. ఫాంహౌజ్‌లో తనను కలిసిన బీఆర్ఎస్ నాయకుల ముందు మాటల గారడీ చేస్తున్నారా? కేడర్‌ను కాపాడుకునేందుకు తనదైన స్టైల్‌లో కన్ఫ్యూజ్ చేస్తున్నారా? మాయల మరాఠీ, టక్కుటమారం విద్యలు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్ చెప్పే ముచ్చట్లు.. ఆయన ముచ్చట తీర్చేనా?కేసీఆర్ లేటెస్ట్ కామెంట్స్ పొలిటికల్‌గా కాక రేపుతున్నాయి. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు సీఎం అయ్యేవారే కాదని.. తాము మాత్రం సింగిల్‌గా పవర్‌లోకి వస్తామని చెప్పారు. ఆనాడు మోదీ తన మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం తాను ఎక్కడా వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆరోపించారు. బెల్లం ఉన్న దగ్గరికే ఈగలు వస్తాయని.. ఇప్పుడు తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క కస్సున లేచారు. బీఆర్ఎస్ కార్యకర్తలను ఊహాలోకంలో ఉంచండి.. మీరేమో ఫాంహౌజ్‌లోనే ఉండండి అంటూ సెటైర్లు వేశారు. మీరు ఎన్ని కలలు కన్నా.. అధికారంలోకి రావడం అసంభవం అని తేల్చి చెప్పారు సీతక్క.అటు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం గులాబీ బాస్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని.. కేసీఆర్ పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. సింగిల్‌గానే కాదు.. కేసీఆర్ బీజేపీతో జతకట్టినా గెలవలేరని.. మళ్లీ అధికారం కాంగ్రెస్ పార్టీదేనని తేల్చి చెప్పారు. ఫాంహౌజ్‌లో ఉండి కేసీఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక విధ్వంస పునాధుల మీద.. రైజింగ్ తెలంగాణను పునర్ నిర్మిస్తున్నామని కాంగ్రెస్ చీఫ్ తెలిపారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. కుటుంబం కోసం తెలంగాణ ప్రయోజనాలను పదేళ్ల పాటు ప్రధాని మోదీ ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు మహేశ్ కుమార్ గౌడ్. రాజకీయ విమర్శలు ఎలా ఉన్నా.. కేసీఆర్ వైఖరి మాత్రం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీకి రాకున్నా, ప్రజల్లోకి వెళ్లకున్నా.. ఫాంహౌజ్‌లో మకాం వేసి రాజకీయ మంటలు రాజేసే ప్రయత్నం గట్టిగా చేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. మళ్లీ గెలుస్తామని.. తాను మరోసారి ముఖ్యమంత్రి అవుతానంటూ.. కేసీఆర్ మైండ్ గేమ్ అడుతున్నారని అంటున్నారు. అమావాస్యకో, పున్నమికో ఎర్రవల్లి ఫాంహౌజ్‌కు పార్టీ నేతలను రప్పించుకోవడం. వచ్చేది మన ప్రభుత్వమే అంటూ వారికి భరోసా ఇవ్వడం కేసీఆర్‌కు రొటీన్ ప్రోగ్రామ్‌గా మారింది.కాంగ్రెస్‌లో ఏదో అయిపోతోంది.. అన్నివర్గాల్లో వ్యతిరేకత వస్తోంది.. అంటూ ఫేక్ ప్రచారాన్ని ప్రజలపై బలంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని చెబుతున్నారు. ఈ కుట్రను గుర్తించే.. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సోషల్ మీడియా చేస్తున్న ఫేక్ ప్రచారంపై ఫైర్ అవుతున్నారు. దోచుకుని దాచుకున్న బ్లాక్ మనీతో కేటీఆరే ఇదంతా చేయిస్తున్నారని మండిపడుతున్నారు. కేటీఆర్ సోషల్ మీడియాలో.. కేసీఆర్ ఫాంహౌజ్‌లో.. ఇద్దరూ కలిసి రేవంత్ సర్కార్‌ను బద్నామ్ చేసే కుతంత్రం అమలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు కాక మీదున్నాయి. మళ్లీ తానే సీఎం అవుతానంటూ కేసీఆర్ చేస్తున్న ఈ కామెంట్స్ మైండ్ గేమ్ మినహా మరోటి కాదని.. బీఆర్ఎస్‌కు అంత సీన్ లేదని.. వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమేనని తేల్చిచెబుతున్నారు హస్తం నేతలు.

## ఆశా వర్కర్ల ధర్నా

**జనం వెలుగు, హైదరాబాద్:-** దరాబాద్‌లోని కోఠిలో ఆశా వర్కర్స్ యూనియన్ ఆందోళనలు చేపట్టింది. ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ఆశా కార్యకర్తలు ధర్నా చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, వేతనం పెంచాలని కోరారు. పదోన్నతులు, బీమా, పింఛన్ సమస్యలు పరిష్కరించాని డిమాండ్ చేశారు. ఈక్రమంలో రహదారిపై బైఠాయించిన ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## రాష్ట్రంలో మహిళలకు కరువైన భద్రత

### తన మానాన్ని రక్షించుకోవడానికి రైలు నుండి దూకిన మహిళ

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**జనం వెలుగు, ఆర్మూర్:-** రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఎంఎంటిఎస్ రైలులో తనపై జరిగే అత్యాచారాన్ని రక్షించుకునేందుకు ఓ మహిళ ఎంఎంటీఎస్ రైలు నుండి దూకి ప్రాణంకన్న మిన్నగా భావించే తన మానాన్ని కాపాడుకునేందుకు రైలులో నుండి దూకడం జరిగిందని ఆమె తెలిపారు. మహిళ కోచ్ లోకి నిందితుడు ప్రవేశించి అత్యాచార యత్నం చేశాడని ఆమె ఆరోపించారు. ఆ ఆగంతకుడి యత్నం నుండి తనను తాను కాపాడుకునేందుకు బాధితురాలు రైలు నుండి కిందికి దూకిందని ఆమె అన్నారు. బాధిత మహిళ గాయాలపాలై, పండ్లు ఊడి పోయి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని ఆమె తెలిపారు. రాష్ట్రంలో షీ టీంలు ఏమి చేస్తున్నాయని బాధితురాలిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కమాండ్ కంట్రోల్ ను పోలీసులకు అప్పగించి శాంతి భద్రతలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు.

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్.

రాష్ట్రంలో జరగాల్సింది అందాల పోటీలు కాదని రాష్ట్ర మహిళలకు ముందుగా భద్రతను కల్పించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నాడు. బాధితురాలికి రాష్ట్ర ప్రభుత్వ మే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం చేయించాలని నిందితుడుని పట్టుకుని కఠినంగా శిక్షించాలని, బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశాడు.

## సీఎం రేవంత్ చీఫ్‌గెస్ట్‌గా.. తానా అధికారిక ఆహ్వానం

**జనం వెలుగు, హైదరాబాద్, మార్చి 24:-** తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తానా ఆధ్వర్యంలో జులై 3 నుంచి 5 వరకు అమెరికా మిషిగాన్ రాష్ట్ర, నోవీ నగరంలో శుభర్బన్ కలెక్షన్ షోప్లేస్ వేదికగా 24వ తానా మహా సభలు జరగనున్నాయి.అమెరికాలో 24వ తానా మహా సభలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ముఖ్య అతిధిగా ఆహ్వానించింది తానా సంఘం. అమెరికాలోని మిచిగాన్‌లో జులై 3 నుంచి జరగనున్న TANA మహా సభలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో తానా చైర్మన్ నాదెళ్ల గంగాధర్, మాజీ అధ్యక్షుడు జయరామ్ కోమటి.. కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్ర, చందు గొర్రెపాటి, శశి దొప్పాలపాడి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఉత్తర అమెరికాలో తెలుగువాళ్లందరి కోసమే కాకుండా తెలుగు రాష్ట్రాల్లోనూ తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను సీఎంకు వివరించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మహా సభలకు చీఫ్‌గెస్ట్‌గా హాజరుకావాలని కోరారు.తానా సంస్థ ఉత్తర అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘంగా మంచి గుర్తింపు పొందింది. ఈ సంస్థ నార్త్ అమెరికా తెలుగు సామాజిక, సాంస్కృతక, విద్యా రంగాల్లో విశేషంగా సేవలందిస్తోంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ తానా సభలు భారతీయ వర్గాల్లో అతిపెద్ద సదస్సులో ఒకటిగా నిలుస్తోంది. తానా మహాసభలు జరుగుతున్నాయంటే.. ప్రపంచంలో ఉన్నటువంటి అందరి దృష్టి అమెరికాలో జరుగుతున్న తానా మహాసభలు వైపై ఉంటుంది. తానా గత కొన్ని సంవత్సరాలుగా అమెరికాలో తెలుగు సంస్కృతిని పరిరక్షించేందుకు కృషి చేస్తోంది. ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే ఈ సభలకు ప్రపంచవ్యాప్తంగా ప్రవాసాంధ్రులు భారీగా హాజరవుతారు.ఈ కార్య క్రమంలో సాంస్కృతిక, వ్యాపార, ఆధ్యాత్మిక, రాజకీయ, వైద్య, ఇంజనీరింగ్, శాస్త్ర వివిధ రంగాల్లో పేరు పొందిన ప్రముఖులు, కళాకారులు, రచయితలు, సినీ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, ఆధ్యాత్మిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొంటారు. ప్రతి సారి జరిగే తానా మహా సభల్లో సుమారు 10,000 మందికి పైగా తెలుగు ప్రజలు పాల్గొంటారు.

జనంవెలుగు TELTEL/2023/87917

జనరల్ న్యూస్

మంగళవారం 25 - 03 - 2025



# పాత్రికేయుల సమస్యలపై పోరాటాలే శరణ్యం

**పొడగింపులదే రాజ్యం**
**మరో మూడు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు**
**మండిపడుతున్న పాత్రికేయులు**
**సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీజె ఎస్ఎస్**
**కొత్త అక్రిడిటేషన్ల జారీలో అలసత్వం**
**పట్టించుకోకపోతే పతనమే!**

**జనం వెలుగు, నిజామాబాద్:–** వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ గడువును మరో 3 నెలల పాటు పొడగిస్తూ, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 31వ తేదీతో అక్రిడీటేషన్ కార్డుల గడవు ముగియనుంది. మరో 3 నెలల పాటు పొడిగించడం వలన జర్నలిస్టులు మండిపడుతున్నారు.

## ప్రమాదం అంచున పత్రిక స్వేచ్ఛ

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్య హెల్త్ కార్డులు, కొత్తవారికి అక్రిడిటేషన్ కార్డులు,ప్రభుత్వం విస్మరించోద్దని సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందని వారిలో బీసీ జర్నలిస్టులే ఎక్కువగా ఉండడం గమనార్హం. సమస్యను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని, ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

జర్నలిస్టుల హక్కులు ప్రమాదపు అంచుల్లో ఉన్నాయి జాగ్రత్త!

గత ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని అన్నారు. పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నరని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇలాగే కొనసాగితే అక్రిడిటేషన్ కార్డులను మరో 5 సంవత్సరాల వరకు ఇలాగే పొడిగించే అవకాశం ఉంటుందని, జర్నలిస్టులు అప్రమత్తం కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులను ఇవ్వలేకపోయింది. ఉన్న కార్డులను రెనివల్ స్టిక్కర్లు వేస్తూ కాలయాపన చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ప్రతిసారి ఇలాగే పొడగిస్తూ కాలయాపన చేయడం ఇది యావత్తు విలేకరుల సమాజాన్ని అవమానించడమే అవుతుంది. మీడియా పట్ల అలాంటి పక్షపాత దొరణులు కొనసాగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని విలేకరులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని సంఘం తరపున డిమాండ్ చేశారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై ఐక్య కూటమి ఆవిర్భావం

**కన్వీనర్ గా దాసు సురేశ్**
**ఢిల్లీ గల్లీల్లో కూడా పోరాటాలకు దిగుతాం.**
**ముక్తకంఠంతో నినదించిన బీసీ సమాజం.**

**జనం వెలుగు, హైదరాబాద్:–** విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ ఐక్య కూటమి ఆవిర్భవించింది. బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ను ఐక్య కూటమి కన్వీనర్ గా ఎన్నుకున్నారు. త్వరలో పౌర సమాజంలో కీలకమైన వ్యక్తులతో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ఐక్య కార్యాచరణతో ముందుకు వెళ్లాలని కూటమి నిర్ణయించింది. బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ అధ్యక్షతన హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి పౌర సమాజంలో కీలకమైన ప్రొఫెసర్లు, విద్యావంతులు, విద్యార్థులు, లాయర్లు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రధాన పార్టీల లోని బీసీ నేతలు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అవసరమైతే ఢిల్లీ గల్లీలో పోరాటం చేస్తామని బీసీ సమాజం ముక్తకంఠంతో నినదించింది. 42 శాతం రిజర్వేషన్ల సాధన ఐక్య కూటమి కన్వీనర్ దాసు సురేష్ మాట్లాడుతూ, బీసీ సమాజం ఒకే వేదికపైకి రావాలసిన అవసరముందన్నారు. రిజర్వేషన్లను సంపూర్ణంగా అమలు చేయడానికి న్యాయ కోవిదులు, రాజకీయ నాయకులతో నిరంతర విస్తృత సమావేశాలు నిర్వహిస్తామన్నారు. రిజర్వేషన్లు అమలయ్యే వరకు రాష్ట్రంలో, కేంద్రంలో పోరాటాలను తీవ్రతరం చేస్తామని చెప్పారు. క్షేత్రస్థాయిలో బీసీల సాధికారత కోసం శ్రమిస్తున్న విద్యార్థి నాయకుల, మహిళా నాయకురాళ్ల, సామాజిక కార్యకర్తల, మేధావుల, న్యాయవాదుల, జర్నలిస్టుల శక్తిని ఏకీకరణ చేసి బలమైన ఉద్యమాన్ని నిర్మింస్తామన్నారు. బీసీలలో అంతర్గత సమన్వయాన్ని పెంచడంతో పాటు దళితులు, మైనారిటీలు, గిరిజనుల సహకారాన్ని సైతం కూడగట్టి బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ముందుకు కొనసాగుతామని చెప్పారు. రాజకీయ పార్టీలకు బీసీ ఓట్లపై అనివార్యతను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధాని మోడీకి బీసీలపై ప్రేమ ఉంటే దేశంలో కులగనణ నిర్వహించి బీసీల లెక్కలు తేల్చాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు. సంపదను సృష్టించడంలో ముందున్న బీసీలకు సంపదలో సమాన వాటాను కల్పించాలన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు బిల్లు రాష్ట్ర అసెంబ్లీలో పాస్ అయి చట్టబద్ధత దిశగా తొలి అడుగు పడిందని, కామారెడ్డి డిక్లరేషన్ ను



కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఇక బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధి నుంచి కేంద్రం కోర్టులోకి వెళ్ళిందని, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చదానికి కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీలు విహెచ్ హనుమంతరావు, రాపోలు ఆనంద భాస్కర్, ఎమ్మెల్సీలు మధుసూదనా చారి, అద్దంకి దయాకర్, బిజెపి బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, బహుజన ముక్తి పార్టీ జాతీయ దాసు రామ్ నాయక్, ప్రముఖ జర్నలిస్టు తెలంగాణ విట్టల్, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహరాజ్ తదితరులు హాజరయ్యారు.

# భూ బకాసురులపై చర్యలు తీసుకోండి



**జనం వెలుగు, ఆర్మూర్:–** జక్రాన్ పల్లి మండలంలోని అర్గుల్ గ్రామంలోని కాలేజి పేర సోసైటీని ఏర్పాటు చేసి 291 సర్వే నంబర్ లోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు సోమవారం జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. కాగా అర్గుల్ గ్రామంలో యజ్ఞ జూనియర్ కాలేజీ పేరుతో సొసైటీని ఏర్పాటు చేసి సర్వేనెంబర్ 291లో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని సోసైటి పేర కబ్జా చేశారని కలెక్టర్ ఇచ్చిన పిర్యాదులో గ్రామస్థులు పేర్కొన్నారు. ఇట్టి 5 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామ సమిష్టి అవసరాలకు కేటాయించాలని గ్రామ పెద్దలు కలెక్టర్ ను కోరారు. గ్రామస్థులు ఇంటర్మీడియట్ బోర్డుకు వెళ్లి యజ్ఞ జూనియర్ కాలేజ్ పేరుతో అర్గుల్ శివారులో ఏమైనా అనుమతి పొందారని సమాచారం కోరగా ఈ పేరుతో ఎలాంటి అను మతులు లేవని ఆకాలేజీ నడుస్తా లేదని రాతపూర్వకమైన సమాచా రాన్ని గ్రామస్థులకు అందించడం జరిగింది. అట్టి ప్రతిని (కాపిని) కలెక్టర్ కి అందించడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఎలాంటి సొసైటీ కాలేజీ గ్రామంలో నిర్మించకుండా ముందుగానే ప్రభుత్వానికి నామినేల్ డబ్బు చెల్లించి కొనుగోలు చేసినట్లుగా భవిష్యత్తులో అమ్ముకునే విధంగా 25 సంవత్సరాల క్రితం ప్లాన్ రూపొందించుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని గ్రామస్థులు కలెక్టర్ కు విన్నవించారు. అంతేకాకుండా 30, 40 లక్షలు రూపాయల మొరాన్ని అమ్ముకున్నారని ఇది చట్ట విరుద్ధ మని వీరిపై చట్ట పరమైన చర్య తీసుకోవాలని, వీరికి చేసిన ఐదు ఎకరాల భూమిని రద్దుచేసి గ్రామ అవసరాలకు కేటాయించాలని కలెక్టర్ ను వారు కోరారు. మా శివారులో గల భూమి మాదని తప్పుడు పద్ధతులను చూయించి ప్రభుత్వాన్ని మోసం చేసిన వారిపై కేసు పెట్టాల్సిందని కోరుతూ, గ్రామస్థులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని కలెక్టర్ కు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు మేకల మధుసూదన్, రమేష్, బి దేవరాం, గొల్ల రాజ గంగారాం, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరో సత్యాగ్రహ సమరానికి సిద్ధం కావాలి



**కాంగ్రెసు ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి**

**జనం వెలుగు, బాల్కొండ:–** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మరో సత్యాగ్రహ సమరానికి కాంగ్రెసు నాయకులు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్న మైందని బాల్కొండ నియోజకవర్గపు కాంగ్రెసు పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి పిలుపునిచ్చాడు. ఏఐసిసి కాంగ్రెసు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మరిపల్లి, మోర్తాడ్, భీంగల్, ఏర్గట్ల తథితర మండలాలలో కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహాక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించాడు. భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ పై, స్వాతంత్ర్య ఉద్యమంలో రథసారథి అయిన మహాత్మాగాంధీలపై బిజెపి నాయకులు నీచమైన వ్యాఖ్యానాలు చేస్తున్నారని ఆయన విమర్శించాడు. టిపిసిసి సూచనల మేరకు గ్రామాలలో పాదయాత్రలను నిర్వ హించాలని కాంగ్రెసు నాయకులను, కార్యకర్తలను ఆయన కోరాడు. ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం సత్యాగ్రహం చేస్తే, బిజెపి నాయకుల తీరుపై మరో సత్యాగ్రహ చేయాల్సిన అవసరం ఉందని రాహుల్ చేసిన సూచనల మేరకు ప్రతి కాంగ్రెసు కార్యకర్తలు జై బాపు, జై భీం, జై సంవిధాన్ లను నిర్వహించాలని ఆయన అన్నాడు. భారత దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెసు పార్టీ గట్టిగా కృషి చేస్తొందని ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పర్యవేక్షకుడు, ఎంఎల్సి బల్మూరి వెంకట్, కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, కార్పోరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెసు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**జనం వెలుగు, నిజామాబాద్, మార్చి 24** : ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా టీ బీ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి చేపట్టిన ఈ ర్యాలీని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థినులు, వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. టీ. బీ అంతం మనందరి పంతం, క్షయ వ్యాధి నిర్మూలనకు పాటుపడదాం అని నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. క్షయ వ్యాధి నిర్మూలనకు చేపడుతున్న చర్యల గురించి, వ్యాధి లక్షణాలు, పాటించాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానం గురించి టీ బీ నియంత్రణ విభాగం అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం, జిల్లా టీ బీ నియంత్రణ విభాగం కో ఆర్డినేటర్ రవిగౌడ్, నర్సింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థినులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 82 ఫిర్యాదులు



**జనం వెలుగు, నిజామాబాద్, మార్చి 24** : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల పేరుతో బోగస్ ఐటీ క్లైయిమ్స్....

దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఫుల్ జోరుమీదున్నాయి. ఓట్ల రూపంలో కాదు.. ఫండింగ్ లో. అవును మీరు వింటున్నది నిజమే.. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కూడా వీటి ముందు దిగదుడుపే మరి. నిజానికి రాజకీయ పార్టీ పెట్టిన వారు ఏం చేయాలి.. ఎన్నికలు వస్తే అభ్యర్థులను పోటీకి పెట్టాలి. జనంలోకి వెళ్లి ప్రచారం చేయాలి. మరి వీటికి జనం ఇచ్చే విరాళాలే కీలకం. అందుకే ఫండింగ్ తీసుకుంటాయి. పార్టీని రన్ చేసుకుంటాయి. కానీ ఈసీ గుర్తింపులేని, అడ్రస్ లేని కొన్ని రాజకీయ పార్టీలు.. విచిత్రంగా.. ఎన్నికల్లో ప్రచారం చేయడం కంటే.. పార్టీకి విరాళం ఇవ్వడం వల్ల కలిగే ఐటీ మినహాయింపు బెనిఫిట్స్ గురించి ఫుల్ జోష్ తో ప్రచారం చేస్తుంటాయి. ఎందుకంటే వారి లెక్కలు వారికి ఉన్నాయి మరి. జస్ట్ పొలిటికల్ ఫండింగ్ కోసమే నడిచేవి పెరుగుతున్నాయనడానికి తాజాగా బయటికొస్తున్న బోగస్ క్లెయిమ్ లెక్కలే నిదర్శనం.. కానీ చాలా మంది ఇదే లూప్ హోల్ ను అడ్డం పెట్టుకుని బోగస్ క్లెయిమ్ గేమ్ నడిపిస్తున్నారు. ఇందుకోసం పొలిటికల్ పార్టీలను వాడుకుంటున్నట్లుగా తేలింది. 2022 నుంచి 2024 మధ్య ఏకంగా పది వేల కోట్ల రూపాయల స్కాం నడిచిందన్న మ్యాటర్ తెరపైకి వచ్చింది.మనది ప్రజాస్వామ్య దేశం. రాజకీయ పార్టీ పెడితే కామన్ మ్యాన్ కు లేని బెనిఫిట్స్ ఎన్నో వచ్చి పడుతాయి. మొన్నటిదాకా పార్టీలకు విరాళం ఎవరు ఇస్తున్నారో కూడా తెలియకపోయేది. సుప్రీం తీర్పుతో ఇది మారింది. సో సరిగ్గా ఇలాంటి బెనిఫిట్స్ ను క్యాష్ చేసుకునేందుకే రాజకీయ పార్టీ అవతారం ఎత్తుతారు కొందరు. జస్ట్ పాన్ డబ్బా మాదిరిగా పార్టీ ఆఫీస్ ఉంటుంది. ఒక కుర్చీ, ఒక టేబుల్ అంతే. అది కూడా సాదాసీదా ఏరియాల్లోనే. చుట్టు పక్కల వారికి కూడా ఏం డౌట్ రాదు. కానీ ఆ పార్టీ అకౌంట్లలో మాత్రం లక్షలు, కోట్ల ట్రాన్సాక్షన్స్ ఆ డబ్బా ఆఫీస్ నుంచే నడిపిస్తుంటారు. అక్కడే గేమ్ ఉంది మరి. ఇక్కడ మనం అన్ని గుర్తింపు లేని పార్టీలను పాయింట్ అవుట్ చేయడం లేదు. ఐటీ నిఘాలో తేలిన విషయాలనే ప్రస్తావిస్తున్నాం.మూడేళ్లలో ఏకంగా 10 వేల కోట్ల రూపాయల మేర స్కాం నడిచినట్లు ప్రాథమికంగా ఐడెంటిఫై చేసింది.2022 నుంచి 2024 వరకు రెండేళ్లలో 3,260కి పైగా ఇలాంటి పార్టీలకు ఇంత మొత్తం ఫండింగ్ గా వచ్చిందని తేలింది. రాజకీయ పార్టీలు విరాళాలు సేకరించడం తప్పు కాదు. కానీ పోటీ పెట్టకుండా, ఖాతాల నుంచి డబ్బును ఎక్కడికి తీసుకెళ్తున్నారు.. ఎటు మళ్లిస్తున్నారో చూస్తే అసలు డౌట్లన్నీ బయటికొస్తున్నాయి. షెల్ కంపెనీలకు వెళ్తున్నట్లు, థర్డ్ పార్టీలకు చేరుతున్నట్లుగా ఐటీ శాఖ గుర్తించింది. నిజానికి గుర్తింపు లేని పార్టీల్లో 75 శాతం అసలు పోటీనే పెట్టడం లేదని సాక్షాత్తూ ఎన్నికల సంఘమే గుర్తించింది. ఇందులోనూ 90 శాతం పార్టీలు ట్యాక్స్ బెనిఫిట్స్ కోసం కచ్చితంగా ఇవ్వాల్సిన రిపోర్ట్స్ ను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇవ్వట్లేదని ఐడెంటిఫై చేశారు.ఈసీ గుర్తింపు పొంది, దేశ రాజకీయాలను శాసిస్తున్న జాతీయ, ప్రాంతీయ పార్టీల కంటే గుర్తింపు లేని పొలిటికల్ పార్టీల ఖజానా గలగలలాడుతోంది. ఒక్కసారి ఆ లెక్కలు చూద్దాం. 2025 జనవరిలో ఎన్నికల సంఘం తన తాజా ఆడిట్ రిపోర్ట్ లో ఇచ్చిన లెక్కల ప్రకారం బిజెపి వద్ద 7,113 కోట్ల క్యాష్, అలాగే బ్యాంకు బ్యాలెన్స్ ఉంది. అదే కాంగ్రెస్ వద్ద 857.15 కోట్ల రూపాయలున్నట్లు తేలింది. సో ఈ లెక్కలతో పోల్చితే గుర్తింపులేని పార్టీల మ్యాటర్ జోరుగా ఉంది. మరో విషయం.. సీబీడీటీ కూడా ఈ లెక్కల్ని కాలిక్యులేట్ చేయగా.. ట్యాక్స్ పేయర్స్ ఇస్తున్న విరాళాలకు.. ఫండింగ్ తీసుకుంటున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు చూపిస్తున్న లెక్కలకు అస్సలు మ్యాచింగ్ కుదరట్లేదు. సో ఎలక్టోరల్ ఫండింగ్ ను దుర్వినియోగం చేస్తున్నారని CBDT హైలెట్ చేసింది.గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు 5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విరాళాలు ఇచ్చిన వారిని ఐటీ శాఖ లిస్టవుట్ చేసింది. 2022–23లో దాతలు ఐటీ చట్టంలోని 80GGB అలాగే 80GGC కింద కలిపి 10,975 కోట్ల రూపాయలకు పైగా పన్ను మినహాయింపును క్లెయిమ్ చేసినట్లు ఐటీ డేటా చెబుతోంది. రాజకీయ పార్టీలు ప్రకటించిన విరాళాల లెక్కలు చూస్తే కేవలం 4,858 కోట్ల రూపాయలు మాత్రమే ఉంది.